Registered No. HSE/49. [Price : Rs.1-00 Paise

RIGHT TO INFORMATION

ఆంధ్రప్రదేశ్ రాజపత్రము

# THE ANDHRA PRADESH GAZETTE

## PART IV-A EXTRAORDINARY

## PUBLISHED BY AUTHORITY

No. 2] AMARAVATI, TUESDAY, MARCH 20, 2018.

## ANDHRA PRADESH BILLS
## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

The following Bill was introduced in the Andhra Pradesh Legislative Assembly on 20th March, 2018.

## L. A. BILL No.2 of 2018

**A BILL FURTHER TO AMEND THE ANDHRA PRADESH PRIVATE UNIVERSITIES (ESTABLISHMENT AND REGULATION) ACT, 2016.**

Be it enacted by the Legislature of the State of Andhra Pradesh in the Sixty-Ninth Year of the Republic of India, as follows :-

**1.** (1) This Act may be called the Andhra Pradesh Private Universities (Establishment and Regulation) (Amendment) Act, 2018. Short title and commencement.

(2) The entries 1 to 5 of the schedule of section 3 shall be deemed to have come into force with effect on and from the 23rd May, 2017 and entry 6 thereof shall be deemed to have come into force with effect on and from the 7th February, 2018.

**2.** In the Andhra Pradesh Private Universities (Establishment and Regulation) Act, 2016 (hereinafter referred to as the Principal Act) in section 11, for the words, "way of amendment of schedule", the words, "issuing a notification amending the schedule", shall be substituted. Amendment of section 11.

**3.** In the Principal Act, in the schedule in columns 1, 2, 3, and 4, the following entries shall be inserted, namely,- Amendment to schedule (Act No. 3 of 2016.

| 1 | 2 | 3 | 4 |
|---|---|---|---|
| 1. | VIT-AP University Amaravati. | Vellore Institute of Technology-Andhra Pradesh(VIT-AP) No.1-38, Palasamudram (Village and Mandal), Chittoor District-517599, Andhra Pradesh. | 07-08-2015 |
| 2. | SRM University, Amaravati. | SRM Trust, No. 3, Veerasamy Street, West Mambalam, Chennai-600033, Tamilnadu. | 24-01-2012 |
| 3. | Centurion University of Technology and Management (AP), Vizianagaram. | Centurion School of Rural Enterprise Management Trust (CSREM Trust), HIG-5, Phase-1, BDA Duplex, Pokhariput, Bhubaneswar-751 020, Odisha. | 24-08-2007 |
| 4. | IFMR University, Sri City, Chittoor District. | Institute of Financial Management and Research, 24, Kothari Road, Nungambakkam, Chennai-600 034, Tamilnadu. | 06-10-1970 |
| 5. | Great Lake International University, Sri City, Chittoor District. | Great Lakes Institute of Management (GLIM), 2nd Floor, NPL Devi Building No. 111, Kalki Krishnamurthy Salai (LB Road), Thiruvanmiyur, Chennai-600041, Tamilnadu. | 13-02-2004 |
| 6. | Saveetha Amaravati University. | Saveetha Amaravati University, Vaishnavi Complex, 3rd Floor, Opp : Executive Club, . Near Dr. Ramesh Hospital Junction (Mc. Donalds), Vijayawada-520 008, Andhra Pradesh. | 27-07-2015 |

Repeal of Ordinance No. 1 of 2018.

4. The Andhra Pradesh Private Universities (Establishment and Regulation) (Amendment) Ordinance, 2018 is hereby repealed.

## STATEMENT OF OBJECTS AND REASONS

In order to develop Andhra Pradesh into a "Knowledge and Education Hub" of global standards, and to provide high quality, research oriented and industry relevant education and to establish educational Institutions of international standards and achieve national objectives of better access, equity and excellence in higher education, the legislature of the State have enacted "the Andhra Pradesh Private Universities (Establishment and Regulation) Act, 2016" for establishment of Private Universities in the State. The Act came into force with effect from 25th January, 2016.

2. Based on Detailed Project Reports submitted by the Sponsoring Bodies of Greenfield Private Universities and recommendations of the Expert Committee constituted for this purpose, Government have issued letters of Intent of ten (10) Sponsoring Bodies to set up Greenfield Private Universities in Andhra Pradesh, subject to fulfilling certain terms and conditions, for establishment of Private Universities in Andhra Pradesh.

3. In the regard, out of ten (10) Sponsoring Bodies, six (6) Sponsoring Bodies i.e., VIT, SRM, Centurion, Great Lakes Institute of Management, IFMR and Saveetha Amaravathi University have submitted their compliance reports to the Government. The Expert Committee have verified the compliance reports of the Sponsoring Bodies of VIT, SRM, Centurion, Great Lakes Institute of Management, IFMR and Saveetha Amaravathi University.

4. Section 3(1) and (2) read with section 11 of the Andhra Pradesh Private Universities (Establishment and Regulation) Act, 2016 (Act No. 3 of 2016), Provides that Government has to permit the establishment of a University by inclusion of the name and location of the University, the name and the address of the Sponsoring Body and details of its registration in the Schedule, by way of amendment to the said Act, so as to run classes as required under section 29 of the Andhra Pradesh Private Universities (Establishment and Regulation) Act, 2016.

5. In the first instance, the Sponsoring Bodies of Five (5) Private Universities i.e., (1) VIT-AP University, Amaravathi, (2) SRM University, Amaravathi, (3) Centurion University of Technology and Management (AP), Vizianagaram (4) IFRM University, Sri City, Chittoor (5) Great Lake International University, Sri City, Chittoor have submitted their compliance report to the Government. The Expert Committee have been verified the compliance report of the above five (5) Sponsoring Bodies. After careful examination Government have issued orders for inclusion of above five (5) sponsoring bodies in the schedule of Andhra Pradesh Private Universities (Establishment and Regulation) Act, 2016 (Act No. 3 of 2016) vide G.O.Ms.No. 23, Higher Education (EC) Department, dated 23-05-2017.

6. Subsequently, the Sponsoring Body of Veeraiyan Saraswathi Trust of Chennai has submitted their compliance to the Government. The Expert Committee have recommended to include the details of sponsoring body of Veeraiyan Saraswathi Trust of Chennai for establishment of Saveetha Amaravathi University at Amaravathi in the Schedule of Andhra Pradesh Private University Act, 2016.

7. Accordingly, it has been decided to amend the Andhra Pradesh Private Universities (Establishment and Regulation) Act, 2016 (Act No. 3 of 2016) suitably.

8. As the Legislature of the State is not then in session having been prorogued and it has been decided to give effect to the above decision immediately, the Andhra Pradesh Private Universities (Establishment and Regulation) (Amendment) Ordinance, 2018 (Andhra Pradesh Ordinance 1 of 2018) was promulgated by the Governor on the 6th February, 2018.

9. The Bill replaces the above Ordinance to give effect to the above decision.

**GANTA SRINIVASA RAO,**
Minister for Human Resource Development.

**MEMORANDUM UNDER RULE 95 OF THE RULES OF PROCEDURE AND CONDUCT OF BUSINESS IN THE ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY.**

The Andhra Pradesh Private Universities (Establishment and Regulation) (Amendment) Bill, 2018, after it is passed by the Legislature of the State may be submitted to the Governor for his assent under article 200 of the Constitution of India.

**GANTA SRINIVASA RAO,**
Minister for Human Resource Development.

**M. VIJAYA RAJU,**
Secretary to State Legislature (I/c).

# ఆంధ్రప్రదేశ్ బిల్లులు

## ఆంధ్రప్రదేశ్ శాసనసభ

## ఈ క్రింది బిల్లు ఆంధ్రప్రదేశ్ శాసనసభలో 2018, మార్చి 20వ తేదీన ప్రవేశపెట్టబడినది.

## 2018 లోని 2వ శాసనసభ బిల్లు

**ఆంధ్రప్రదేశ్ ప్రైవేటు విశ్వవిద్యాలయముల (స్థాపన మరియు క్రమబద్ధీకరణ) చట్టము, 2016ను ఇంకనూ సవరించుటకైన బిల్లు.**

భారత ప్రజారాజ్యపు అరవై తొమ్మిదవ సంవత్సరములో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనమండలి, ఈ క్రింది విధముగా శాసనము చేసినది :-

**1.** (1) ఈ చట్టమును ఆంధ్రప్రదేశ్ ప్రైవేటు విశ్వవిద్యాలయముల (స్థాపన మరియు క్రమబద్ధీకరణ) (సవరణ) చట్టము, 2018 అని పేర్కొనవచ్చును. *సంగ్రహనామము మరియు ప్రారంభము.*

(2) 3వ పరిచ్ఛేదపు అనుసూచిలోని 1 నుండి 5 వరకు ఉన్న సమోదులు, 2017, మే 23వ తేదీన మరియు అప్పటి నుండి అమలులోనికి వచ్చినట్లు భావించబడవలెను మరియు అందలి 6వ నమోదు 2018, ఫిబ్రవరి 7వ తేదీన మరియు అప్పటి నుండి అమలులోనికి వచ్చినట్లుగా భావించబడవలెను.

**2.** (ఇందు ఇటు పిమ్మట ప్రధాన చట్టమని పేర్కొనబడు) ఆంధ్రప్రదేశ్ ప్రైవేటు విశ్వవిద్యాలయముల (స్థాపన మరియు క్రమబద్ధీకరణ) చట్టము, 2016 యొక్క 11వ పరిచ్ఛేదములో "అనుసూచిని సవరించుట ద్వారా" అను పదములకు బదులుగా "అనుసూచిని సవరిస్తూ అధిసూచనను జారీ చేస్తూ" అను పదములను ఉంచవలెను. *11వ పరిచ్ఛేదమును సవరణ.*

**3.** ప్రధాన చట్టము యొక్క అనుసూచిలోని 1, 2, 3 మరియు 4గడులలో ఈ క్రింది నమోదులను చొప్పించవలెను, అవేవనగా,- *అనుసూచికి సవరణ (2016లోని 3వ చట్టము).*

| 1 | 2 | 3 | 4 |
|---|---|---|---|
| 1. | విఐటి-ఏపి విశ్వవిద్యాలయము అమరావతి. | వెల్లూరు సాంకేతిక సంస్థ ఆంధ్రప్రదేశ్ (విఐటి-ఏపి) నెం. 1-38, పాలసముద్రం (గ్రామం మరియు మండలం) చిత్తూరు జిల్లా - 517599, ఆంధ్రప్రదేశ్. | 07-08-2015 |
| 2. | ఎస్ఆర్ఎమ్ విశ్వవిద్యాలయము, అమరావతి. | ఎస్ఆర్ఎమ్ ట్రస్టు, నెం. 3, వీరాసామి వీధి, పశ్చిమ మాంబలం, చెన్నైయ్-600033, తమిళనాడు. | 24-01-2012 |
| 3. | సెంచూరియన్ యూనివర్సిటి ఆఫ్ టెక్నాలజి అండ్ మేనేజ్‌మెంట్ (ఏ.పి), విజయనగరం. | సెంచూరియన్ స్కూల్ ఆఫ్ రూరల్ ఎంటర్‌ప్రైజ్ మేనేజిమెంట్ ట్రస్టు (సిఎస్ఆర్ఈఎమ్ ట్రస్టు) హెచ్ఐజి-5, ఫేజ్-1, బీడిఏ డూప్లెక్స్, పొఖారిపుట్, భువనేశ్వర్-751020, ఒడిశా. | 24-08-2007 |
| 4. | ఐఎఫ్ఎమ్ఆర్ విశ్వవిద్యాలయము, శ్రీ సిటీ, చిత్తూరు జిల్లా. | ఆర్థిక నిర్వహణ మరియు పరిశోధన సంస్థ, 24, కొఠారి రోడ్డు, నుంగమ్ బాక్కమ్, చెన్నైయ్-600034, తమిళనాడు. | 06-10-1970 |
| 5. | గ్రేట్ లేక్ అంతర్జాతీయ విశ్వవిద్యాలయము, శ్రీ సిటీ, చిత్తూరు జిల్లా. | గ్రేట్ లేక్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజిమెంట్ (జిఎల్ఐఎమ్), 2వ అంతస్థు, ఎస్‌పిఎల్ దేవి బిల్డింగ్ నెం. 111, కల్కి క్రిష్ణమూర్తి సాలై (ఎల్‌బి రోడ్డు), తిరువన్‌మియూర్, చెన్నైయ్-600041, తమిళనాడు. | 13-02-2004 |
| 6. | సవీత అమరావతి, విశ్వవిద్యాలయము. | సవీత అమరావతి విశ్వవిద్యాలయము, వైష్ణవి కాంప్లెక్స్, 3వ అంతస్థు, ఎగ్జిక్యూటివ్ క్లబ్ ఎదురుగా, డా॥ రమేష్ హాస్పిటల్ జంక్షన్ దగ్గర (మెక్ డోనాల్డ్సు) విజయవాడ-520008, ఆంధ్రప్రదేశ్. | 27-07-2015 |

2018లో 1వ అధ్యాదేశము రద్దు.

**4.** ఆంధ్రప్రదేశ్ ప్రైవేటు విశ్వవిద్యాలయముల (స్థాపన మరియు క్రమబద్ధీకరణ) (సవరణ) అధ్యాదేశము, 2018 ఇందుమూలముగా రద్దు చేయబడినది.

## ఉద్దేశాలు - కారణాలు

ఆంధ్రప్రదేశ్‌ను ఒక ప్రపంచ స్థాయి ప్రమాణములు గల "విజ్ఞాన మరియు విద్యకు కేంద్ర స్థానము"గా అభివృద్ధి చేయుటకు మరియు ఉన్నత నాణ్యత, పరిశోధనా ప్రాముఖ్యతగల మరియు పరిశ్రమ సంబంధిత విద్యను అందించడానికి మరియు అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో విద్యా సంస్థలను స్థాపించి, ఉన్నత విద్యలో మెరుగైన ప్రవేశ సౌలభ్యాన్ని సమర్థ్యాన్ని మరియు విశిష్టతకు సంబంధించి జాతీయ లక్ష్యాలను సాధించడానికిగానూ రాష్ట్రంలో ప్రైవేటు విశ్వవిద్యాలయాలను ఏర్పాటు చేయుట కొరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనమండలి "ఆంధ్రప్రదేశ్ ప్రైవేటు విశ్వవిద్యాలయముల ( స్థాపన మరియు క్రమబద్ధీకరణ) చట్టము, 2016"ను చేసింది. ఈ చట్టము, 2016, జనవరి 25వ తేదీ నుండి అమలులోనికి వచ్చింది.

2. గ్రీన్‌ఫీల్డ్ ప్రైవేటు విశ్వవిద్యాలయములకు చెందిన ప్రాయోజిత సంస్థలు సమర్పించిన సవివరమైన ప్రాజెక్టు నివేదికలు మరియు దీని నిమిత్తం ఏర్పాటు కాబడిన నిపుణుల కమిటీ సిఫారుసులపై ఆధారపడి ప్రభుత్వము, ఆంధ్రప్రదేశ్‌లో ప్రైవేటు విశ్వవిద్యాలయములను స్థాపించుట కొరకు కొన్ని నిబంధనలు మరియు షరతుల పాటింపుకు లోబడి, ఆంధ్రప్రదేశ్ గ్రీన్‌ఫీల్డ్ ప్రైవేటు విశ్వవిద్యాలయములను ఏర్పాటు చేయుటకై పది (10) ప్రాయోజిత సంస్థలకు అంగీకార పత్రాలను జారీ చేసింది.

3. దీనికి సంబంధించి, పది (10) ప్రాయోజిత సంస్థలకు గానూ, ఆరు (6) ప్రాయోజిత సంస్థలు అంటే, విఐటి, ఎస్ఆర్ఎం, సెంచూరియన్, గ్రేట్‌లేక్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజిమెంట్, ఐ.ఎఫ్.ఎం.ఆర్ మరియు సవీత అమరావతి విశ్వవిద్యాలయములు తమ అంగీకార నివేదికలను ప్రభుత్వానికి సమర్పించాయి. నిపుణుల కమిటీ, ప్రాయోజిత సంస్థలైన విఐటి, ఎస్ఆర్ఎం, సెంచూరియన్, గ్రేట్‌లేక్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజిమెంట్, ఐఎఫ్ఎంఆర్ మరియు సవీత అమరావతి విశ్వవిద్యాలయములకు చెందిన అంగీకార నివేదికలను సరిచూసింది.

4. ఆంధ్రప్రదేశ్ ప్రైవేటు విశ్వవిద్యాలయముల (స్థాపన మరియు క్రమబద్ధీకరణ) చట్టము, 2016లోని 29వ పరిచ్ఛేదము క్రింద ఆవశ్యకమైనట్లుగా తరగతులను నిర్వహించుటకుగానూ, సదరు చట్టమును సవరించుట ద్వారా విశ్వవిద్యాలయము పేరు మరియు స్థలము, ప్రాయోజిత సంస్థ పేరు మరియు చిరునామా మరియు అనుసూచిలో దాని రిజిస్ట్రేషను వివరాలను చేర్చుట ద్వారా విశ్వవిద్యాలయ స్థాపనకు ప్రభుత్వము అనుమతించవలెనని ఆంధ్రప్రదేశ్ ప్రైవేటు విశ్వవిద్యాలయముల (స్థాపన మరియు క్రమబద్ధీకరణ) చట్టము, 2016 (2016లో 3వ చట్టము)లోని 11వ పరిచ్ఛేదముతో పాటు 3(1) & 2 పరిచ్ఛేదము నిబంధిస్తోంది.

5. ప్రథమంగా, ఐదు (5) ప్రైవేటు విశ్వవిద్యాలయములకు చెందిన ప్రాయోజిత సంస్థలు అంటే (1) విఐటి-ఏ.పి. విశ్వవిద్యాలయము, అమరావతి (2) ఎస్ఆర్ఎం విశ్వవిద్యాలయము, అమరావతి (3) సెంచూరియన్ యూనివర్సిటి ఆఫ్ టెక్నాలజి అండ్ మేనేజిమెంట్ (ఏ.పి), విజయనగరం (4) ఐఎఫ్ఎంఆర్ విశ్వవిద్యాలయము, శ్రీ సిటీ, చిత్తూరు (5) గ్రేట్‌లేక్స్ అంతర్జాతీయ విశ్వవిద్యాలయము, శ్రీ సిటీ, చిత్తూరు తమ అంగీకార నివేదికలను ప్రభుత్వానికి సమర్పించడం జరిగింది. నిపుణుల కమిటీ పై ఐదు (5) ప్రాయోజిత సంస్థల అంగీకార నివేదికలను సరిచూసింది. జాగ్రత్తగా పరిశీలించిన తరువాత 23-05-2017 తేదీగల ఉన్నత విద్య (ఇసి) శాఖ జీ.ఓ. ఎం.ఎస్. నెం. 23 ద్వారా, ఆంధ్రప్రదేశ్ ప్రైవేటు విశ్వవిద్యాలయముల (స్థాపన మరియు క్రమబద్ధీకరణ) చట్టము, 2016 (2016లోని 3వ చట్టము)లోని అనుసూచిలోని పై ఐదు (5) ప్రాయోజిత సంస్థలను చేర్చుటకు ప్రభుత్వము, ఉత్తరువులను జారీ చేసింది.

6. దరిమిలా, చెన్నైకు చెందిన వీరయన్ సరస్వతి ట్రస్ట్, ప్రాయోజిత సంస్థ తన అంగీకారమును ప్రభుత్వానికి పంపించింది. అమరావతిలో సవీత అమరావతి విశ్వవిద్యాలయమును స్థాపించుటకై చెన్నైకు చెందిన వీరయన్ సరస్వతి ట్రస్ట్, ప్రాయోజిత సంస్థ వివరాలను ఆంధ్రప్రదేశ్ ప్రైవేటు విశ్వవిద్యాలయముల చట్టము, 2016లోని అనుసూచిలో చేర్చుటకు నిపుణుల కమిటీ సిఫారసు చేసింది.

7. తదనుసారంగా, ఆంధ్రప్రదేశ్ ప్రైవేటు విశ్వవిద్యాలయముల (స్థాపన మరియు క్రమబద్ధీకరణ) చట్టము, 2016 (2016లోని 3వ చట్టము)ను తగు విధంగా సవరించాలని నిర్ణయించడం జరిగింది.

8. రాష్ట్ర శాసనమండలి ప్రోరోగ్ చేయబడి, అధివేశనములో లేనందునూ మరియు పై నిర్ణయాన్ని వెంటనే అమలు చేయవలెనని నిర్ణయించినందుననూ గవర్నరు ఆంధ్రప్రదేశ్ ప్రైవేటు విశ్వవిద్యాలయముల (స్థాపన మరియు క్రమబద్ధీకరణ) (సవరణ) అధ్యాదేశము, 2018 (2018లోని ఆంధ్రప్రదేశ్ అధ్యాదేశము-1), 2018, ఫిబ్రవరి 6వ తేదీన జారీ చేయడమైనది.

9. పై నిర్ణయాన్ని అమలు చేయుటకై పై అధ్యాదేశము స్థానే ఈ బిల్లును ప్రవేశపెట్టడమయినది.

గంటా శ్రీనివాస రావు,
మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి.

**ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాప ప్రక్రియ మరియు నిర్వహణ నియమావళిలోని 95వ నియమము క్రింద వివరణ.**

ఆంధ్రప్రదేశ్ ప్రైవేటు విశ్వవిద్యాలయముల (స్థాపన మరియు క్రమబద్ధీకరణ) (సవరణ) బిల్లు, 2018ను రాష్ట్ర శాసనమండలి ఆమోదించిన పిమ్మట భారత సంవిధానములోని 200వ అనుచ్ఛేదము క్రింద అనుమతి నిమిత్తము గవర్నరుకు సమర్పించవలెను.

గంటా శ్రీనివాస రావు,
మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి.

ఎమ్. విజయ రాజు,
రాష్ట్ర శాసన మండలి కార్యదర్శి (ఇన్‌ఛార్జి).

---- X ----

Printed by the Commissioner of Printing, at A.P. Legislative Assembly Printing Press, Amaravati.